# ఇందులో...

1. గోదావరిలోయలో బొగ్గుగనులు.

2. సింగరేణి కాలరీస్ ప్రభావానికిలోనయ్యే గిరిజన మండలాలు

3. ప్రాంతం అభివృద్ధిచెందింది కాని - గిరిజనులు అభివృద్ధి చెందలేదు.

4. బొగ్గుగనుల వల్ల దెబ్బతినే గిరిజన ప్రాంతాలు.

5. జి.వో.నెం. 64 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ - 18-04-1990.
ప్రకారం పునరావాసం

6. సింగరేణి కాలరీస్ వారిచ్చే పరిహారం - ఉద్యోగలివ్వకుండా మినహాయింపు.

7. 1997లో సుప్రీంకోర్టు ఉత్తర్వులు.

8. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పునరావాస పథకం.

9. గిరిజన ప్రాంతాలకు వర్తించే పంచాయితీ రాజ్ చట్టంలో కొన్ని ముఖ్యభాగాలు.

10. 2000 సంవత్సరంలో - ఖైర్‌గూడ ప్రాజెక్టు ప్రారంభం - కోర్టుతగవులు.

11. ఒరిస్సా ప్రభుత్వం తయారు చేసిన పునరావాసపథకం.


12. జాతీయ పునరావాస విధానం 2004 (గ్రామీణాభివృద్ధిశాఖ, భారత ప్రభుత్వం).

13. జాతీయపునరావాస పథకం 2004, సుప్రీంకోర్టు ఆదేశాల అమలుకై
హైకోర్టులో కేసు.

14. సింగరేణి వల్ల దెబ్బతినే గ్రామాలు మండలాల వారీగా

15. సింగరేణి కాలరీస్ వల్ల దెబ్బతినే గ్రామాలు మండలాల వారీగా

# గోదావరి లోయలో బొగ్గుగనులు






**కోల్ బెల్ట్**

1. సిరిపూర్ కోల్ బెల్ట్
2. దొర్లి-బెల్లంపల్లి కోల్ బెల్ట్
3. సోమగూడెం - ఇందారం కోల్‌బెల్ట్
4. చిన్నూర్ కోల్‌బెల్ట్
5. రామగుండం కోల్‌బెల్ట్
6. ములుగు కోల్‌బెల్ట్
7. ఎల్లందు కోల్‌బెల్ట్
8. అనిసత్తిపల్లి-మునుగూరు - చెర్ల కోల్‌బెల్ట్
9. కొత్తగూడెం కోల్‌బెల్ట్
10. పాల్వంచ కోల్‌బెల్ట్
11. బెడదనూరు కోల్‌బెల్ట్
12. అయినపాలెం-ఎర్రగుంట కోల్‌బెల్ట్
13. సత్తుపల్లి - చింతలపూడి కోల్‌బెల్ట్.

**ఏజన్సీ ప్రాంతంలో నిర్వాసితులకు లాభాల్లో వాటా : ప్రాంతం అభివృద్ధి మొత్తం బాధ్యత, పరిశ్రమలదే**


సింగరేణి కాలరీస్ ప్రభావానికిలోనయ్యే మండలాలు
ఆంధ్రప్రదేశ్‌లోని బొగ్గుగనుల ప్రాంతంలో గిరిజనుల అభివృద్ధి
DEVELOPMENT OF TRIBALS IN COAL BELT OF ANDHRA PRADESH
PROXIMAL HINTERLAND
N
అదిలాబాద్
ADILABAD
కరీంనగర్
KARIMNAGAR
వరంగల్
WARANGAL
ఖమ్మం
KHAMMAM
PROXIMAL HINTERLAND

## అదిలాబాద్ జిల్లా

01. వంకిడి
02. కాగజ్ నగర్
03. సిరిపూర్
04. సిరిపూర్ టౌన్
05. బిజ్జూర్
06. దేహగాన్
07. వేమనపల్లి
08. కొత్తపల్లి
09. చెన్నూర్
10. జైపూర్
11. మంచిర్యాల
12. లక్షిపేట్
13. దండేపల్లి
37. ఆసిఫాబాద్
41. మందమర్రి
42. బెల్లంపల్లి
44. కాజీపేట్
45. తిర్యాని

## కరీంనగర్ జిల్లా

01. రామగుండం
02. కమాన్‌పూర్
03. మంథని
04. కాటారం
05. మహదేవపూర్
06. ముత్తారం

## వరంగల్ జిల్లా

01. చిట్యాల
02. భూపాల్‌పల్లి
03. వెంకటాపూర్
04. ఏటూరునాగారం
05. మంగపేట్
06. తడ్వై
07. కొత్తగూడెం
29. ఘన్‌పూర్ (ములుగు)

## ఖమ్మం జిల్లా

01. వాజీడు
02. వెంకటాపురం
03. చెర్ల
04. దుమ్ముగూడెం
05. భద్రాచలం
11. సత్తుపల్లి
13. పెనుబల్లి
27. కామేపల్లి
28. గార్ల
29. బయ్యారం
31. పినపాక
32. మనుగూరు
33. అశ్వాపురం
38. చంద్రుగొండ
39. జులూర్‌పాడు
40. ఎంకూరు
41. కొనిజర్ల
42. సింగరేణి
43. ఎల్లందు
44. టేకులపల్లి
45. కొత్తగూడెం
46. పాల్వంచ



## మనరాష్ట్రంలో బొగ్గుగనులు

మన రాష్ట్రంలో బొగ్గును గనులనుండి వెలికి తీసే సింగరేణి కాలరీస్ భారత ప్రభుత్వ యాజమాన్యంలో నడిచే ప్రభుత్వరంగసంస్థ. 1989 సంవత్సరం కంపెనీ వంద సంవత్సరాలు పూర్తిచేసుకుంది. అదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంజిల్లాలలో గల ఈ బొగ్గు గనులు చాలా వరకు గిరిజన ప్రాంతంలో అంటే షెడ్యూల్డు ఏరియాలో ఉన్నాయి.

## ప్రాంతం అభివృద్ధిచెందింది కాని - గిరిజనులు అభివృద్ధి చెందలేదు

ఈ బొగ్గు గనుల వల్ల ప్రాంతం అభివృద్ధి చెందింది. చాలా మందికి ఉపాధి దొరికింది. కాని అందుకు తగినట్లుగా ఇక్కడి గిరిజనులు అభివృద్ధి చెందలేదు. 1980లో బొగ్గు గనులకోసం గిరిజనుల భూమి సేకరిస్తే, బదులుగా వేరే భూమి ఇవ్వాలని సుప్రీంకోర్టు ఉత్తర్వులిచ్చింది. గిరిజన సంక్షేమ శాఖ 1989లో 'డవలప్‌మెంట్ ఆఫ్ ట్రైబల్స్ ఇన్ కోల్ ఫీల్డ్స్ ఆఫ్ ఏ.పి.' అనే ఒక ప్రణాళిక రూపొందించింది.

## బొగ్గుగనుల వల్ల దెబ్బతినే గిరిజన ప్రాంతాలు

అదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో కాలరీస్ వారి ఆధ్వర్యంలో నడిచే గనులున్నాయి. ఈ జిల్లాల్లో షెడ్యూల్డు తెగల జనాభామొత్తం 10.57 లక్షలు. ఇది మొత్తం జనాభాలో 13.10% కాలరీస్ ప్రభావానికి లోనయ్యేవి 55 మండలాలు వీటి విస్తీర్ణం 11,078 చ.కి.మీ. ఈ మండలాల్లో మొత్తం జనాభా 19.48 లక్షలు. దీంట్లో 4.06 లక్షలు గిరిజనులు (ఆంధ్రప్రదేశ్‌లోని కోల్‌బెల్ట్‌లో గిరిజనుల అభివృద్ధి - గిరిజన సంక్షేమశాఖ నివేదిక 1989)

ఈ నివేదికను సింగరేణికాలరీస్ అధికారులతో సంప్రదించి గిరిజన సంక్షేమశాఖ తయారుచేసింది. కాని ఏ ప్రభుత్వం ఈ ప్రణాళిక పట్టించుకోలేదు. గనులు, ప్రాజెక్టులు, అభయారణ్యాల వల్ల నిర్వాసితులయ్యే వారికి పునరావాసం కోసం 1990లో సాంఘిక సంక్షేమశాఖ ఒక ఉత్తర్వు (జి.ఓ) జారీ చేసింది.

ఈ ఉత్తర్వు ప్రకారం ఏర్పాటు చేయవలసిన సౌకర్యాలు - స్థూలంగా

**జి.వో.నెం. 64 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ**

**18-04-1990. ప్రకారం పునరావాసం**

బాధ్యత వహించవలసిన అధికారులుః - సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ.

పరిహారం:

1) ప్రాజెక్టు రిపోర్ట్‌లో పునరావాస పథకంలో భాగంగా ఉండాలి.

2) కుటుంబంలో ఒకరికన్నా ఉద్యోగం ఇవ్వాలి.

3) స్వాధీనం చేసుకొనే భూముల ధరను కలెక్టర్ ఖాయపరచాలి.

4) స్వాధీనంచేసుకొన్న భూములను పూర్తిగా ప్రాజెక్టువారు వాడుకోకపోతే - అభూములను స్వంత బాధ్యత మేరకు వాడుకునేందుకు/సాగుచేసుకునేందుకు నిర్వాసితులను అనుమతించాలి.

5) ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ప్రమాదాల రీత్యా, చనిపోయేవారికి, గాయపడేవారికి, వన్యప్రాణుల దాడికి గురయ్యేవారికి తగిన పరిహారం చెల్లించాలి.

6) పునరావాసం పూర్తి అయినతరువాతే ప్రాజెక్టు పనులు ప్రారంభించాలి.

**సింగరేణి కాలరీస్ వారిచ్చే పరిహారం - ఉద్యోగలివ్వకుండా మినహాయింపు.**

1. భూమికి బదులుగా 2.5 ఎకరాల పల్లం లేదా 5 ఎకరాల మెట్ట.

2. ఉద్యోగాలిచ్చే పరిస్థితి లేదు.

ఇంధనశాఖవారు జి.వో.424 ది.15-07-88, జి.వో.310, 11-11-91 (ఇ.యఫ్.ఇ.యస్.యస్.టి) ద్వారా ఉద్యోగం ఇవ్వకుండా మినహాయింపు ఇచ్చారు. **5000 మంది భూమికోల్పోయినవారు ఊద్యోగాలు కోరుతూ 800 రిట్ పిటీషన్‌లు దాఖలు చేసారని సింగరేణికాలరీస్ పేర్కొన్నది.**

3. ప్రభుత్వభూమి దొరకకపోతే - జిల్లాకలెక్టర్/పి.వో. ఐ.టి.డి.ఏ/ఆర్.డి.వో. లతో ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా భూమి కొనుగోలు చేసి ఇవ్వడానికి ఏర్పాటు చేశారు.

## 1997లో సుప్రీంకోర్టు ఉత్తర్వులు

ఇది ఇలా ఉండగా తూర్పుగోదావరి షెడ్యూలు ఏరియాలో (గిరిజన ప్రాంతంలో) లాటరైట్ ఖనిజం తవ్వకోడానికి గిరిజనేతరుల కిచ్చిన కౌళ్ళు (లీజ్) చెల్లవని, 'శక్తి' స్వచ్ఛందసంస్థ దాఖలు చేసిన పిటీషన్ మీద ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 1993 తీర్పులో రద్దు చేసింది. గిరిజన సంక్షేమశాఖ ఈ తీర్పు గిరిజనేతరులుగల ప్రభుత్వసంస్థలకు కూడా వర్తిస్తుందని చెప్పింది. ఇదే దారిలో 'సమత' స్వచ్ఛంద సంస్థ కూడా విశాఖ గిరిజన ప్రాంతాలలో గిరిజనేతరులకు ఇచ్చిన తీర్పులు చెల్లవని హైకోర్టులో దావావేసింది. కాని 'సమత' కేసును హైకోర్టు కొట్టేసింది. 'శక్తి' కేసులో లీజ్‌లు రద్దైన కంపెనీలు, 'సమత' సుప్రీం కోర్టుకు వెళ్ళారు. 1997లో సుప్రీంకోర్టు 'శక్తి' కేసులో హైకోర్టు ఇచ్చిన తీర్పునే ఖాయం చేసిందికాని, ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వరంగ సంస్థలకు (కేంద్ర, రాష్ట్ర) భూమి కేటాయించవచ్చని, వాటికోసం భూమి సేకరించవచ్చునని మినహాయింపు ఇచ్చింది. ఈ సంస్థల వల్ల నష్టపోయిన గిరిజనుల పునరావాసం కోసం ఈ క్రింది ఆదేశాలను జారీచేసింది.

## సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పునరావాస పథకం:-

<u>బాధ్యతగల అధికారులు:-</u> గనులతవ్వకానికి అనుమతిచ్చేముందు ప్రధానమంత్రి, గ్రామీణాభివృద్ధిశాఖ, పర్యావరణశాఖల మంత్రులతో ఒక ఉపసంఘం ఏర్పరచాలి.

1) కంపెనీ లాభాలలో 20% ప్రాజెక్టుల వల్ల నష్టపోయే ప్రాంతం అభివృద్ధికి శాశ్వత నిధిగా ఏర్పరచాలి.

2) కంపెనీ తనఖర్చులో భాగంగా - నష్టపోయే ప్రాంతంలో అడవులు పెంచడం, పర్యావరణం కాపాడడం. రవాణా సమాచార సౌకర్యాల కోసం.

3) అక్కడి గిరిజనులలోధైర్యం, ఆత్మవిశ్వాసం - ఉపాధి అవకాశాలను పెంచే చదువునేర్పే పాఠశాలలు, సాంకేతిక శిక్షణ సంస్థలు, వారి అర్హతలకు అనుగుణంగా తమ కంపెనీ/ ప్రాజెక్టులలో ఉద్యోగం - కంపెనీ ఆసుపత్రులలో వైద్యసౌకర్యం - ఆరోగ్యం పారిశుధ్య నిర్వహణ - నిర్వాసితులకు ఒకేచోట ఇండ్లునిర్మించడం - ఈ ఖర్చంతా ప్రాజెక్టు ఖర్చులో భాగంకావాలి. పునరావాసం అంతా పంచాయితీరాజ్ చట్టం ప్రకారం జరగాలి అని హైకోర్టు తీర్పు ఇచ్చింది.

# గిరిజన ప్రాంతాలకు వర్తించే పంచాయితీ రాజ్ చట్టంలో కొన్ని ముఖ్యభాగాలు

**1996 పంచాయితీ రాజ్ షెడ్యూలు మరియు ప్రాంతాల విస్తరణ చట్టం ఈ చట్టంలో నిబంధనలు స్థూలంగా:**

అ) *సామాజిక వనరుల విషయంలో (ఊరుమ్మడి భూములు, అడవులు, నీటి వనరులు వగైరా) ఆచారంగా వస్తున్న విషయాలకు ప్రాధాన్యం ఇస్తూ, సాంఘిక, మత ఆచారాలకు భంగం కలగకుండా రివాజైన న్యాయాన్ని (కస్టమరీ లా) పాటించాలి.*

ఆ) ఒక గ్రామం సంప్రదాయాల్ని ఆచారాల్ని పాటిస్తూ వారివారి వ్యవహారాల్ని చూసుకునే సముదాయంతో (కమ్యూనిటీ) కూడినదై ఉండాలి.

ఇ) గ్రామంలోని ఒటర్ల జాబితాలో పేర్లు గలిగిన వ్యక్తులతో కూడిన గ్రామసభ ప్రతి గ్రామానికి ఉండాలి.

ఈ) ప్రజల సాంప్రదాయాల్ని, ఆచారాల్ని రక్షించి, ప్రత్యేక సంస్కృతిని, సామాజిక వనరుల్ని, రివాజు పద్ధతుల్లో తగవులు తీర్చే విధానాన్ని పరిరక్షించే విధంగా గ్రామ సభ ఉండాలి.

ఉ) *సాంఘిక, ఆర్థికాభివృద్ధికి గ్రామ స్థాయిలో అమలు జురుపదలచిన పథకాలను ప్రణాళికలను, గ్రామ సభ ఆమోదించడమే కాకుండా, పేదరిక నిర్మూలనకు మిగిలిన కార్యక్రమాలకు లబ్ధిదారులను ఎన్నుకోవడం కూడా గ్రామ సభ చేయాలి.*

ఊ) *పై కార్యక్రమాలకు ఖర్చు చేసిన నిధుల విషయమై పంచాయితీ, గ్రామసభ నుండి ఒక ధృవీకరణ పత్రం పొందాలి.*

ఎ) షెడ్యూల్ ప్రాంతాల్లోని పంచాయితీలలో రిజర్వేషన్ ఆయా పంచాయితీలలోని సామాజిక వర్గాల జనాభానిష్పత్తిలో రాజ్యాంగంలోని 9వ విభాగంలో నిర్దేశించిన పద్ధతిలో ఉండాలి. కాని షెడ్యూల్ తెగలకు మొత్తం సీట్లలో సగానికి తగ్గకూడదు. చైర్‌పర్సన్‌ల పదవులు మొత్తం షెడ్యూల్ తెగలకే కేటాయించాలి.

ఏ) మొత్తం సభ్యులలో పదవవంతు మించకుండా, షెడ్యూల్ తెగల సభ్యులకు అవకాశం లేని జిల్లా, మధ్య స్థాయి పంచాయితీ సంస్థలలో నామినేట్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది.

ఐ) **షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఏదైనా అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టినపుడు, దాని వలన**

**నిర్వాసితులకు పునరావాసం కల్పించే విషయంలో గ్రామసభని, పంచాయితీని సంప్రదించి ఆ ప్రాజెక్టుల ప్రణాళిక అమలు విషయంలో రాష్ట్రస్థాయిలో సంధానం చేసుకోవాలి.**

**ఒ)షెడ్యూల్ ప్రాంతాల్లో చిన్న నీటి వనరుల ప్రణాళిక, నిర్వహణ పంచాయితీలకు అప్పగించాలి.**

**ఓ) షెడ్యూల్ ప్రాంతాల్లో చిన్న ఖనిజాల గనుల లీజు విషయంలో గ్రామసభ అనుమతిని తప్పక పొందాలి.**

ఔ) పంచాయితీల స్వపరిపాలన లక్ష్యంతో పని చేయాలనే ఉద్దేశ్యంతో శాసనసభ ఇచ్చిన అధికారాలు.

1. మధ్యపాన నిషేధాన్ని విధించేందుకు అధికారాన్ని లేదా మత్తు పదార్థాల వినియోగాన్ని లేక అమ్మకాన్ని క్రమబద్ధీకరించడం
2. మైనర్ అటవీ ఫల సాయంపై యాజమాన్యపు హక్కులు.
3. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో భూ బదలాయింపు నిరోధిస్తూ, అక్రమంగా అన్యాక్రాంతమైన భూమిని షెడ్యూల్డ్ తెగల వారికి పునరుద్ధరించడం.
4. గ్రామాల్లోని బజార్లను, మార్కెట్లను, సంతలను నిర్వహించుకునే అధికారం కల్పించటం.
5. షెడ్యూల్ ప్రాంతాల్లో వడ్డీ వ్యాపారాన్ని నియంత్రించడం.
6. అన్ని సామాజిక వర్గాల్లోని సంస్థల్ని, అధికారుల్ని నియంత్రించడం.
7. స్థానిక ప్రణాళికలు, గిరిజన ఉప ప్రణాళికలతో సహా అన్ని ప్రణాళికలు, వనరులపై అధికారాలు ఉండేటట్టు చూడాలి.

## భూసేకరణలో విధివిధానాలు

భారత ప్రభుత్వం, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి ది.11-11-1998 న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వ్రాసిన ఉత్తరం.

కేంద్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ ప్రాంతంలో (గిరిజన ప్రాంతం) అమలు చేయడానికి 1996 లో పంచాయత్‌రాజ్ చట్టాన్ని తెచ్చింది. ఆ చట్టంలో 4 వ సెక్షన్ ప్రకారం:

అభివృద్ధి కార్యక్రమాలకు షెడ్యూల్డ్ ఏరియాలో భూమి సేకరించేటప్పుడు గ్రామ సభ, పంచాయతీని సంప్రదించాలి. ఈ సంప్రదింపులు వారిని వేరే చోట పునరావాసం కల్పించేముందే ఈ సంప్రదింపులు జరగాలి. రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం ఈ అభివృద్ధి కార్యక్రమాల పునారావాసాన్ని సమన్వయ పరచాలి. ఈ విషయమై పాటించవలసిన విధానాల గూర్చి ఖచ్చితంగా అమలు చేయవలసింది.

భూమి అవసరమైన అన్ని సంస్థలు భూసేకరణ ప్రతి పాదనలతో పాటు ఈ క్రింది పత్రాలు జతపరచాలి:

1. గ్రామ పంచాయతీ వారీగా సేకరించవలసిన భూమి వివరాలు.
2. గ్రామ పంచాయతీ తగు సవరణలతో కానీ, సవరణలు లేకుండా కాని ఆమోదం తెలుపుతున్న తీర్మానం. ఈ తీర్మానం భూసేకరణ అధికారుల ప్రతిపాదనలతో జత పరచి పంపాలి.
3. గ్రామ పంచాయతీ కొన్ని భూముల వివరాలు సేకరించడంలో అభ్యంతరం తెలిపితే దానికి కారణాలు పేర్కొన్న గ్రామసభ తీర్మానాలను - గ్రామసభ సూచించిన వేరే మార్గాలను భూసేకరణ ప్రతిపాదనలతో పాటు, ఆ శాఖ, భూసేకరణ అధికారులకు పంపించాలి.

**అధికారులు పాటించవలసిన విధానాలు**

భూసేకరణ అధికారులు గ్రామసభతో చర్చించిన వివిధ ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించాలి. గ్రామసభ - పంచాయతీ తెలిపిన అభ్యంతరాలు - వేరే విధంగా ప్రాజెక్టులు కట్టడానికి ప్రతిపాదనలు - చర్చించడానికి; గ్రామసభ - భూమి కోరుతున్న అభివృద్ధి ప్రాజెక్టు అధికారులతో కలపి ఉమ్మడి సమావేశాలు నిర్వహించి భూసేకరణగూర్చి ఏకగ్రీవంగా ఒక నిర్ణయానికి రావాలి.

రెండునెలలలోపల గ్రామపంచాయతీ అటువంటి సమావేశం నిర్వహించడానికి ముందుకురాకపోతే కలెక్టర్ 4వ సెక్షన్ కింద ప్రకటన జారీ చేసి, 1894 భూసేకరణ చట్టం 5వ సెక్షన్-ఎ విధించిన గడువులోపల అభ్యంతరాలు గలవారు వ్రాతపూర్వకంగా తెలియజేయాలని గ్రామ పంచాయతీకి తెలియచేయాలి. 4వ సెక్షన్ ప్రకారం వ్యక్తిగత ఫిర్యాదులు పరిష్కరించడంతో పాటు గ్రామ పంచాయతీ చేసే ఫిర్యాదులు కూడా కలెక్టర్ పరిష్కరించవలసి ఉంటుంది.

కలెక్టర్ గనుక ఆ అభ్యంతరాలు సరియైనవి అని భావించినట్లైతే - ప్రభుత్వానికి తన అభిప్రాయాలు తెలియచేసి ఉత్తర్వులు పొందాలి. ప్రభుత్వం ఉత్తర్వు తుది నిర్ణయంగా ప్రకటించాలి.

కలెక్టర్ గనుక అభ్యంతరాలు అంతముఖ్యంకాదనుకుంటే చర్చలద్వారా పరిష్కరించవచ్చు. భూసేకరణ ప్రతిపాదనలను పునరావాసానికి అనుకూలంగా కొంతమేరకు మార్చవచ్చు. ప్రభుత్వానికి తెలియపరచకుండానే తుదినిర్ణయం తీసుకోవచ్చు.

పునరావాసం విషయంలో అధికారులు పాటించవలసిన విధానాలు:

1. షెడ్యూల్డు ఏరియాలో ఏ కుటుంబాలైనా నిర్వాసితులైతే పైన పేర్కొన్న 1,2 పేరాల ప్రకారం నడుచుకోవాలి.

2. భూమికోనుగోలు అవసరమైతే - ఇష్టపడిన కొనుగోలుదారు అమ్మకం దారుల పథకం ప్రకారం గ్రామ పంచాయతీ తీర్మానంలో పునరావాస పథకం తెలియ చేయాలి.
3. సమస్యలను ఆమోద యోగ్యంగా పరిష్కరించేందుకు కలెక్టరు అందరికి అంటే పంచాయతీవారికి, ప్రజాప్రతినిధులు, నిర్వాసితులు - పునరావాసం పొందవలసిన వారికి, స్వచ్ఛంద సంస్థలకు నోటీస్ పరిష్కార సమావేశం ఇచ్చి నిర్వహించాలి.
4. నిర్వాసితులు - పునరావాసం పొందేవారికి ఆశ్రయం ఇచ్చే పంచాయతీ వీరందరిమధ్య సత్సంబంధాల దృష్ట్యా సంప్రదింపులు జరిపి - పరిష్కారం కాని విషయాలను ప్రభుత్వానికి నివేదించాలి.

**రాష్ట్రప్రభుత్వం బాధ్యత:**

1. పునరావాస శాఖ ఎప్పటికప్పుడు పునరావాస కార్యక్రమాలలో జరుగుతున్న ప్రగతిని సమీక్షించాలి. ప్రతి సంవత్సరం ఎంత భూమి పునరావాసం కోసం సేకరించింది వైగరా వివరాలు రిజిస్టర్‌గా నిర్వహించాలి.
2. రాష్ట్రస్థాయి రెవిన్యూ - ఇతర శాఖల అధికారులతో ఒక సమన్వయ కమిటీ జిల్లాల వారీగా సేకరించిన భూమి - పునరావాస వివరాలు, కేంద్రప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖతో పాటు, పర్యావరణ శాఖ, సామాజిక న్యాయ శాఖ వారికి కూడా పంపించాలి.

**2000 సంవత్సరంలో - ఖైర్‌గూడ ప్రాజెక్టు ప్రారంభం - కోర్టుతగవులు**

అదిలాబాద్ జిల్లా షెడ్యూలు ఏరియాలోని తిర్యాని మండలంలో ఖైర్‌గూడ బొగ్గుగనులతవ్వకం ప్రాజెక్ట్ కోసం భూసేకరణకై 2000 సంవత్సరం నుండి ప్రభుత్వం ప్రకటనలు ఇవ్వసాగింది. ఈ దశలో భూమి కోల్పోతున్న ఒకరు, సలహాకోసం 'శక్తి' కార్యాలయం కోసం ప్రయత్నించి కనుక్కోలేకపోయారు. పంచాయితీ రాజ్ చట్టం ప్రకారం

గ్రామసభను సంప్రతించకుండా భూసేకరణ చేయరాదంటూ - భూసేకరణ చెల్లదని హైకోర్టు నుండి ఉత్తర్వులు పొందారు. గ్రామసభ ఒప్పందం పొందిన తరువాత సింగరేణి కాలరీస్‌వారు - దాన్ని హైకోర్టులో దాఖలు చేసి - భూసేకరణ ఇతర కార్యక్రమాలతో ముందుకు పోవడానికి అనుమతి పొందారు. గిరిజనులు, కాలరీస్‌వారు సుప్రీంకోర్టు తీర్పును తమపిటీషన్‌లో ప్రస్తావించారు- కాని దాని ప్రకారం పునరావాస పథకం తయారు చేయడం మాట ఎత్తలేదు. 7-1-2004న మరికొంత భూమి ఖైర్‌గూడ ప్రాజెక్ట్ కోసం భూమి కావాలంటూ ప్రభుత్వం ఇంకో ప్రకటన జారీ చేసింది. దీని మీద కొందరు గిరిజనులు కోర్టుకెళ్ళి 2004 ఏప్రిల్ నెలలో నిలుపుదల ఉత్తర్వులు సంపాదించుకున్నారు. ఈ సమయంలోనే...

**ఒరిస్సా ప్రభుత్వం తయారు చేసిన పునరావాసపథకం - 2002**

2002లో ఒరిస్సా రాష్ట్రంలోని రాయగడ జిల్లాలో బాక్సైట్ ఖనిజం కోసం భూసేకరణ ప్రయత్నాలను గిరిజనులు అడ్డుకున్నారు. పోలీసు కాల్పులలో ముగ్గురు గిరిజనులు మరణించారు. ఈ పరిస్థితులను సమీక్షించి రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు ఉదహరిస్తూ ఒక పునరావాస పథకం ప్రకటించింది. దాని వివరాలు ఇవి.

1) బాధ్యత వహించవలసినవారు - ప్రధానమంత్రి ఆధ్వర్యంలో ఒక కమిటీ - ముఖ్యమంత్రి నాయకత్వంలో ఒక మంత్రివర్గ ఉపసంఘం.

పరిహారాలుః

1. నిర్వాసిత గిరిజనులకు ప్రాజెక్టులో 5% షేర్లు (వాటా) ఇవ్వాలి. పోగొట్టుకున్న భూమివిలువను బట్టి షేర్ల సంఖ్య కనీస పరిమితికి తగ్గరాదు.
2. స్వాధీనం చేసుకున్న ప్రాంతం చుట్టు పక్కల 50 కి.మీ. వరకు ఆ ప్రాంతం అభివృద్ధికి కంపెనీ బడ్జెట్‌లో 15% ఖర్చుపెట్టాలి.
3. వచ్చిన లాభాలలో 5% విద్యుత్తు, రవాణా, వైద్య, నీటిపారుదల వ్యవసాయం అభివృద్ధికి కేటాయించి ఈ ప్రాంతం అభివృద్ధిచేయాలి.
4. ఈ మొత్తం జిల్లా కలెక్టర్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఏర్పరచిన కమిటీ ద్వారా ఖర్చుపెట్టించాలి.

# జాతీయ పునరావాస విధానం 2004

## (గ్రామీణాభివృద్ధిశాఖ, భారత ప్రభుత్వం)

బాధ్యత వహించవలసిన అధికారులు:

జిల్లా కలెక్టర్ కంటే తక్కువ వారు కారాదు.

ఏర్పరచవలసిన కమిటీ:

1) నష్టపోయే గ్రామాల మహిళాప్రతినిధులు

2)షెడ్యూలు జాతుల, తెగల ప్రతినిధులు.

3) స్వచ్ఛందసంస్థల ప్రతినిధి

4) ప్రధానబ్యాంక్ ప్రతినిధి

5) పంచాయితీరాజ్ సంస్థల ప్రతినిధులు

6) ఆప్రాంతానికి చెందిన పార్లమెంటు, శాసన సభ సభ్యులు.

పరిహారం: - భూమి కావలసిన సంస్థ, పునరావాసానికి తగిన నిధులు - బాధ్యత వహించవలసిన అధికారి ఆధీనంలో ఉంచాలి.

1. ఈ విధానం సాధారణ ప్రాంతాల్లో 500 కుటుంబాలు - కొండ/గిరిజన ప్రాంతాల్లో 250 కుటుంబాలు నిర్వాసితులౌతుంటే వర్తిస్తుంది.
2. భూసేకరణ ప్రకటన వెలువడేనాటికి మూడేండ్ల ముందునుండీ నివాసం ఉండాలి.
3. భూమికి బదులుగా భూమిగాని లేదా ఖాయమైన ఉద్యోగం గాని ఇవ్వాలి.
4. బదులుగా బంజరుభూమి కేటాయిస్తే - భూమి అభివృద్ధికి హెక్టారుకు రూ.10,000, రూ.5000/ కుటుంబ ఖర్చులకు, కుటుంబానికి ఒక పశువుల కొట్టం కట్టుకోవడానికి రూ.3000/-, చేతివృత్తులవారు, చిల్లరవ్యాపారాలు చేసుకునేవారికి షాపు కట్టుకోవడానికి రూ.10,000/-.
5. వ్యవసాయ కూలీలు - ఇతర కూలీచేసుకొనేవారికి 750 రోజులకు తగ్గకుండా కనీసవేతనం చెల్లించాలి.

6. 1980కు ముందునుండి రిజర్వ్ ఫారెస్టులో గలవారికి ఈపై అన్ని పరిహారాలు లభిస్తాయి.
7. షెడ్యూలు తెగల కుటుంబాలకు భూమిని కేటాయించడంలో ప్రాధాన్యం ఇవ్వాలి.
8. ప్రాజెక్టులో చేపలు పట్టుకునే హక్కు నిర్వాసితులదే.

## జాతీయపునరావాస పధకం 2004 సుప్రీంకోర్టు ఆదేశాల అమలుకై హైకోర్టులో కేసు

అదిలాబాదు గిరిజనులు 2004 ఏప్రిల్ నెలాఖరులో 'శక్తి' చిరునామా సంపాదించుకొనివచ్చి ఈకేసు వివరాలను తెలియపరచారు. తిర్యాని మండలంలోని గ్రామాలు చూసి, గిరిజనులతో మాట్లాడిన తరువాత, గిరిజనాభివృద్ధిసంస్థ ప్రాజెక్టు అధికారి ఆ పైఅధికారులందరికి - జాతీయపునరావాస పధకం 2004, సుప్రీంకోర్టు ఇచ్చిన దేశాల ప్రకారం పునరావాస పధకాన్ని సవరించవలసిందిగా 'శక్తి' ఉత్తరాలు వ్రాసింది. వారినుండి సమాధానంలేదు. అందు వల్ల హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం (పబ్లిక్ ఇంటరస్ట్ లిటిగేషన్) దాఖలు చేసి ఈ విషయమై దాఖలైన ఇతర కేసు వివరాలను తెలియ పరచింది. అధికారుల సమాధానం కోసం, కోర్టు, నాలుగు వారాల సమయం ఇచ్చింది.



MEMORANDUM OF WRIT PETITION
(Under Art.226 of the Constitution of India)
IN THE HIGH COURT OF JUDICATURE OF ANDHRA PRADESH
AT HYDERABAD

(Special Original Jurisdiction)

W.P. No. 11970 of 2004

Between:
'SAKTI' a Voluntary social organisation
for the upliftment of Tribal people
(Regd.No.76/85) Rampachodavaram,
East Godavari District,
Represented by its Director, Dr.P.Sivaramakrishna … Petitioner

And

1. Union of India
   Represented by its Secretary to Govt.
   Ministry of Rural Dev. (Department of
   Land Resources), New Delhi.
2. Govt. of A.P. rep. by its Secretary,
   Energy (PR) Department, secretariat
   Buildings, Hyderabad.
3. Govt. of A.P. rep. by its Secretary,
   Social Welfare Department, Secretariat
   Buildings, Hyderabad.
4. The District Collector, Adilabad District, Adilabad
5. The Revenue Divisional Officer (Land Acquisition Officer),
   Utnoor Mandal, Adilabad Dist.

6. The District of Social Welfare, Intergrated Tribal
Development Agency (ITDA) A.P. Hyderabad,

7. The Singareni Colleries Company Limited, rep. by its
Chairman and Managing Director, Lakdikapool,
Hyderabad. … Respondents

The address for service of all notices and summons on the abovenamed Petitioner's Organisation is that of their Counsel, Sri A. Ramalingeswara Rao, Advocate, 3-6-207/1&2, Opp. lane to Telugu Academy, Maqdoom Marg, 15th street, Himayathnagar, Hyderabad - 500 029.

For the reasons stated in the acccompanying affidavit, the above named petitioner prays that this Hon'ble court may be pleased to issue any appropriate Writ, order or Direction more particularly one in the nature of a Writ of Mandamus directing the respondents to **prepare a Resettlement and Rehabilitation Package for the Project Affected Families of Khairguda Open Cast Project of Bellampalli region of Adilabad District of the 7th respondent in the light of the National Policy of Resettlement and Rehabilitation for project Affected Families 2003 and the decision of the Hon'ble Supreme Court reported in AIR 1997 SC 3297 and implement the same within a time frame** and pass such other orders as this Hon'ble court deem fit and proper in the circumstances of the case.

Hyderabad
08-07-2004

COUNSEL
FOR PETITIONER

**సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం - గనులవల్ల నష్టపోతున్న వారికి కాలరీస్‌లో లాభాల్లో వాటా,  ఈ ప్రాంతాలలో గిరిజన విద్య, వైద్యం గృహనిర్మాణ పథకాలు, పర్యావరణం**

అభివృద్ధి కోసం సింగరేణి కాలరీస్‌వారు 20% నిధులు తమ బడ్జెట్‌లో ఈ ఖర్చుపెట్టాలి. ఈ ఖర్చు ప్రత్యక్షంగా గిరిజనుడికి లాభించాలి. ఈ కాలరీస్‌లో ఉద్యోగం పొందే చదువు అతనికి నేర్పే బాధ్యత కాలరీస్‌దే. సుప్రీంకోర్టు తీర్పు, జాతీయపునరావాస పథకం ఒక్క సింగరేణికాలరీస్‌వారికే కాదు, నిర్వాసితులయ్యే అందరికీ భూమిసేకరించే అన్ని సంస్థలకు వర్తిస్తుంది. 70 చట్టాన్ని బట్టి ఇచ్చినతీర్పు కాబట్టి ఇది 70 తరువాత నిర్వాసితులైన వారందరికి వర్తిస్తుంది.

## కోర్టుతీర్పు అమలుజరిగే విధానం:

కోర్టులు ఆదేశిస్తాయి కాని దాన్ని ఏవిధంగా ఏ అధికారి అమలు పరచాలో చట్టాలుచేసి, ప్రభుత్వం స్పష్టంగా ఉత్తర్వులు జారీచేసినప్పుడు మాత్రమే మనం కాని, కోర్టులు కాని, బాధ్యతవహించవలసిన ఆ అధికారిని నిలదీయడానికి అవకాశం ఉంటుంది. సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది, కాని, దాన్ని ఎలా అమలుపరచాలో ఒరిస్సా ప్రభుత్వంలాగే మన ప్రభుత్వం విధి విధానాలు రూపొందించాలి. అయితే పంచాయితీరాజ్ చట్టం ప్రకారం ఈ తీర్పు అమలు జరగాలి అంటే భూమి తీసుకున్న సంస్థలు తాము ఖర్చుపెట్టవలసిన సొమ్ముకు; పథకాలు, లబ్ధిదారులను గ్రామసభ రూపొందించాలి. గ్రామ సభకు ఆసంస్థలు జమాఖర్చులు చెప్పాలి అని పంచాయితీరాజ్ చట్టం చెపుతుంది. ఈ సంస్థలు కేటాయించవలసిన సొమ్ముగిరిజనాభివృద్ధి సంస్థ సాయంతో, గ్రామసభ తీర్మానించిన విధంగా ఖర్చు పెట్టాలని మనం పట్టు పట్టవచ్చు. జాతీయపునరావాసపథకం 2004 అమలుపరచడం జిల్లా కలెక్టరు బాధ్యత.

అయితే ఇవన్నీ సాధించుకోవాలంటే గిరిజనులలో చాలా పట్టుదల - ఎవరిచేత ఏంచేయించగలం - ఎవరు దేనికి బాధ్యులు - ఎటువంటి ఉత్తర్వులు సాధించాలి అనేదానిమీద స్పష్టమైన అవగాహన ఉండాలి. ఈ విషయంలో కావలసిన ట్రైనింగ్ ఇవ్వడానికి మిగతా స్వచ్ఛంద సంస్థలను కలుపుకొని మనం కృషి చేద్దాం.

**వెంటనే మన కార్యక్రమం:**

1989లో గిరిజన సంక్షేమశాఖ కోల్ బెల్ట్‌లో గిరిజనుల అభివృద్ధి కోసం తయారు చేసిన రిపోర్టును, సుప్రీంకోర్టు తీర్పు 2004 పునరావాస పథకంలోని ఆదేశాలను బట్టి సవరించి తయారు చేయవలసి ఉన్నది. గిరిజనులు తమ భవిష్యత్తుకు తగ్గట్టుగా రిపోర్టు తయారు చేయించుకోవడంలో పాల్గొని దాని ప్రకారం అన్ని లాభాలు రాబట్టుకొని 'అభివృద్ధి'లో తమవాటా అందుకోడానికి కృషిచేయాలి.

**ఉద్యమించి రాబట్టుకోవాలి:**

సుప్రీంకోర్టు ప్రభుత్వరంగసంస్థలకు మినహాయింపు ఇచ్చినప్పటికీ ఖమ్మం జిల్లాలో అశ్వారావుపేట, దమ్మపేట గిరిజనులు 'శక్తి' నాయకత్వంలో చేసిన ఉద్యమం ఫలితంగా, అడవీ అభివృద్ధి కార్పొరేషన్ పెంచిన 1600 ఎకరాల జీడితోటను, ప్రభుత్వం గిరిజనులకు పంచిపెట్టకతప్పలేదు. ప్రస్తుతం తిర్యాని మండలంలో ప్రారంభం కానున్న ఖైర్‌గూడ కాక మరో 27 గనులు కొత్తగా తవ్వవలసిందిగా ముఖ్యమంత్రి కాలరీస్ వారిని కోరారు. ఖమ్మంజిల్లా సత్తుపల్లి గనులతవ్వకానికి సన్నాహాలు చేస్తున్నారు మణుగూరు మండలం శివలింగాపురం పరిసరాల గ్రామాల స్వాధీనానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి ఇప్పటికే ఇక్కడి కొన్ని గ్రామాలు - ఇంకోచోటినుండి తెచ్చిపెట్టారు. మళ్ళీ వీళ్ళు తరలిపోవాలి. పథకాలకు తీర్పులకు మించిన న్యాయాన్ని మనం ఉద్యమించి రాబట్టుకోవాలి.



## సింగరేణి కాలరీస్ వల్ల నష్టపోయే/పోయిన గ్రామాలు

## (మండలాల వారీగా)

| మండలం | గుర్తించిన గ్రామాలు | ఖాళీచేసిన గ్రామాలు | 50% మించి గిరిజనులు గల గ్రామాలు | 40%-50% గిరిజనులున్న గ్రామాలు |
|---|---|---|---|---|
| **1. అదిలాబాద్ జిల్లా** | | | | |
| వేమనపల్లి | 14 | - | 6 | 8 |
| కొత్తపల్లి | 8 | - | 1 | 7 |
| జైపూర్ | 5 | - | 2 | 3 |
| చెన్నూర్ | 8 | - | 5 | 3 |
| ఆసిఫాబాద్ | 38 | 1 | 17 | 20 |
| మందమర్రి | 6 | - | - | 6 |
| దండేపల్లి | 12 | - | 5 | 17 |
| తిర్యాని | 40 | 1 | 33 | 6 |
| రాశీపేట్ | 18 | 1 | 9 | 8 |
| తాండూర్ | 8 | 1 | 7 | - |
| బెల్లంపల్లి | 13 | - | - | 13 |
| మంచిర్యాల | 3 | - | 1 | 2 |
| దేహగవ్ | 11 | - | 4 | 7 |
| జిజ్జూర్ | 28 | 1 | 15 | 12 |
| సిరిపూర్ (యూ) | 26 | - | 23 | 3 |
| సిరిపూర్ (టి) | 13 | 1 | 3 | 9 |
| కాగజ్‌నగర్ | 13 | - | 9 | 4 |
| వంకిడి | 37 | 2 | 13 | 22 |

| మండలం | గుర్తించిన గ్రామాలు | ఖాళీచేసిన గ్రామాలు | 50% మించి గిరిజనులు గల గ్రామాలు | 40%-50% గిరిజనులున్న గ్రామాలు |
|---|---|---|---|---|
| **2. కరీంనగర్ జిల్లా** | | | | |
| రామగుండం | 18 | - | 9 | 4 |
| కమాన్‌పూర్ | 19 | 2 | 13 | 22 |
| ముత్తారం | 20 | - | 10 | 10 |
| కాటారం | 22 | 3 | 1 | 18 |
| మంథని | 22 | 1 | - | 21 |
| మహాదేవ్‌పూర్ | 15 | - | 12 | 3 |
| **3. వరంగల్ జిల్లా** | | | | |
| ఏటూరునాగారం | 42 | 1 | 19 | 22 |
| భూపాలపల్లి | 6 | - | - | 6 |
| చిట్యాల | 4 | - | - | 4 |
| వెంకటాపూర్ | 6 | - | - | 6 |
| మంగపేట్ | 9 | - | 4 | 5 |
| ఘనపూర్ (యమ్) | 4 | - | - | 4 |
| తడవై | 26 | - | 22 | 4 |
| కొత్తగూడెం | 52 | - | 42 | 10 |
| జూలూరుపాడు | 8 | - | 3 | 5 |
| | 11 | - | 2 | 9 |
| చంద్రుగొండ | 20 | - | 4 | 16 |
| పెనుబల్లి | 10 | - | - | 10 |
| సత్తుపల్లి | 56 | - | 4 | 1 |
| కొనిజర్ల | 18 | - | 2 | 16 |

## సింగరేణి కాలరీస్ ప్రభావానికి లోనయ్యే గ్రామాలు

## అదిలాబాద్ జిల్లా

**1. వంకిడి మండలం**

1. నవేగవ్, 2. చౌపన్‌గుండ, 3. ధాబా, 4. స్వాతి, 5. చింతపల్లి, 6. అర్లి, 7. గొవెగావ్, 8. మహగెవ్, 9. సోనాపూర్, 10. దేవడపల్లి, 11. సర్కెపల్లి, 12. కన్నేరుగావ్, 13. ఖుర్ధ, 14. జైత్రాపూర్, 15. బహేంద్ర, 16. తేజాపూరా, 17. కీర్ధి, 18. గేట్‌జంగవ్, 19. చించోలి, 20. ఇంధాని, 21. అక్ని, 22. గుంజండ, 23. బంబారా, 24. లంజన్‌వీరా, 25. జముల్దాన్, 26. వెల్గి, 27. కధేగేవ్, 28. కోమటిగూడ, 29. సమేల, 30. సరంది, 31. నరపూర్, 32.వంకిడి-కాలెన్, 33. నీమ్‌గేవ్, 34. వంకిడి (కుర్తు), 35. కమన,

**2. కాగజ్‌నగర్ మండలం**

1. చింతగుంట, 2. రాగులగూడ, 3. ఇస్గావ్, 4. మధయ, 5. అంకోధ, 6.కబంధ(డి), 7. మలిని, 8. మొతిందాని, 9. గొంది, 10. మెంట్‌పల్లి, 11. నర్సాపూర్, 12.మారేపల్లి

**3. సిర్‌పూర్ (టౌన్)**

1.అచలి, 2.రుద్రారం, 3.హిరాపూర్, 4.చింతకుంట, 5.చించుపల్లి, 6.దోరపల్లి, 7.భూపాలపట్నం, 8. లోన్‌వెల్లి, 9. అడేపల్లి, 10. చిల్లపల్లి, 11. గార్లపేట,12.మడిపల్లి,

**4. సిర్‌పూర్ (యు) మండలం**

1. దేవుడపల్లి, 2. పొలస, 3. బాబ్జిపేట్, 4. పంగిడి, 5. సీతగొంది, 6. రాఘపూర్, 7.బుర్నూర్, 8. సిర్‌పూర్, 9. కోహినూర్ (కె), 10. కోహినూర్ (బి), 11.సెట్టహడప్పనూర్, 12. చప్రి, 13. పాములవాడ, 14. నెత్నూర్, 15. మహగావు, 16. ధానోర, 17. కాంచనపల్లి, 18. గుమ్మూరు (బి), 19. గుమ్మూరు (కె), 20. కొత్తపల్లి, 21. మామిడిపల్లి, 22.లింగాపూర్, 23. ఎల్లపుతారు, 24. జముల్‌ధాని, 25. వెంకమద్ది, 26. చొర్పల్లి.

**5. బిజ్జూర్ మండలం**

1. బురుగూడ, 2. కొయ్యపల్లి, 3. శివపల్లి, 4. ఫిమడ, 5. కెత్ని, 6. చిత్తం, 7. మర్తడి, 8. కాటేపల్లి, 9. కుకడ, 10. అంబఘాట్, 11. సోమని, 12. నాగేపల్లి, 13. మొగవెల్లి, 14.తాలజి, 15. సొబ్బయి, 16. సుస్మీరు, 17. ఖమ్మరుగాం, 18. గొండేపల్లి, 19. మురళిగుండ, 20.సిల్లేడ, 21. నందిగాం, 22. కొయ్యచించెల్, 23. కట్సరంగపల్లి, 24. పోటపల్లి, 25. రిప్పిన, 26. కొండపల్లి, 27. ముంజంపల్లి.

**6. దేహగాం మండలం**

1. బ్రహ్మంచించులు, 2. చంద్రపల్లి, 3. కుంచెవెల్లి, 4. కలువాడ, 5. పంబపూర్, 6.మాడవల్లి, 7. పోలంపల్లి, 8. లోహ, 9. దిడ్గి, 10. రాంపూర్, 11. రావలుపల్లి,

**7. మంచిర్యాల మండలం**

1. ర్యాలి, 2. నాగప్రాం, 3. ఘడ్‌పూర్

**8. బెల్లంపల్లి మండలం**

1. అంకుశం, 2. బుడకలకి, 3. బెల్లంపల్లి (యు), 4. బుడకుర్దు, 5. కన్నెల్, 6.దుగ్నెపల్లి, 7. రంగపేట, 8. చాకెపల్లి, 9. అక్నెపల్లి, 10. గుర్జాల, 11. పెర్కపల్లి, 12. బత్యాక్‌పల్లి, 13. చంద్రపల్లి.

**9. తండూర్ మండలం**

1. వెంకయ్యపల్లి, 2. కిష్టంపేట్, 3. చౌటుపల్లి, 4. మౌడారం, 5. అబ్బాపూర్, 6.నర్సాపూర్ 7. పెద్దపల్లి.

**10. కాసిపేట్ మండలం**

1. గత్రపల్లి, 2. సానపూర్, 3. తిరుమలాపూర్, 4. ధర్మారావుపేట, 5. కోనూర్, 6.పల్లంగూడ, 7. కనికలపూర్, 8. పెద్దన్పల్లి, 9. చింతగూడ, 10. దేవపూర్, 11. పెద్దాపూర్, 12. వెంకటాపూర్, 13. రట్టెపల్లి, 14. మల్కయ్యపల్లి, 15. కోమటిచైర, 16. ముత్యంపల్లి, 17. కొండాపూర్.

**11. తిర్యాని మండలం**

1. లొడ్డిగూడ, 2. గొయేన, 3. జెద్ని, 4. రుధ్రపూరు, 5. మంద్రుమేడ, 6. లింగిగూడ, 7. అరెగూడ, 8. చౌపిడి, 9. గొయేగెవ్ , 10. సోనాపూర్, 11. కన్నెపల్లి, 12. దుర్గాపూర్, 13. తిర్యాని, 14. గంగాపూరు, 15. రాంపల్లి, 16. మంగి, 17. ఉల్లిపిట్టదొర్లి, 18.దేవయిగూడ, 19. పెద్నకుంట, 20. రాళ్ళకన్నెపల్లి, 21. తలంది, 22. చింతపల్లి, 23. ఇర్కపల్లి, 24.మొయిండగూడ, 25. పంగిడిమద్ర, 26. దంటంపల్లి, 27. కోయతలంది, 28.బోర్ధం, 29. కొంగ్రెగోవ్, 30.గడల్పల్లి, 31. గెన్నెధారి, 32. సుంగపూరు, 33. గుండాల, 34.భీమ్‌పూర్, 35. ఇస్లామ్‌పూర్, 36. మాణిక్యపూరు, 37. కొండ్ల, 38. గంభీరావుపేట, 39. ఏదులపహాడ్

**12. లక్షెట్టిపేట్ మండలం**

1. చల్లంపేట్, 2. తల్మల్లి

**13. దండేపల్లి మండలం**

1. ముకుల్‌పేట్, 2. తల్‌పేట్, 3. తానిమడుగు, 4. కుందల్‌పహాడ్, 5. రెబ్బన్‌పల్లి 6.జెడపేట్, 7. దండేపల్లి, 8. నిల్కివెంచకటపూర్, 9. గూడెం, 10. ముత్యంపేట 11. కోరువిచిల్మ, 12. లింగాపూర్.

**14. మంథమర్రి మండలం**

1. మంథమర్రి, 2. అమర్వాడి, 3. జైమ్మపూర్, 4. అండుగుల్‌పేట్, 5. చిర్రకుంట 6. సారంగపల్లి

**15. ఆసిఫాబాద్ మండలం**

1. సాలెగూడ, 2. గోవింద్‌పూర్, 3. అంకుశపూర్, 4. దండపపూర్, 5. తుంపల్లి, 6.బాబాపూర్, 7. బెల్గవ్, 8. దుగ్లేశ్వర్, 9. ఇటిక్యాల్, 10. కోసర, 11. చిర్రకుంట, 12.పహాడిబండ్, 13. ధానబాయినపేట, 14. కుండేపల్లి, 15. సింగారావు పేట, 16. చోరేపల్లి, 17. సంకెపల్లి, 18. రోటసకాపల్లి, 19. అడ్డఘాట్, 20. ఆడ, 21. కొమ్ముగూడ, 22.వాడిగూడ, 23. దాప్రి, 24. దెమ్మిగూడ, 25. అడ్సనాపూర్, 26. మోవాడ్, 27.సిరియాన్ మోవాడ్, 28. బాలన్‌పూర్, 29. వవ్‌డమ్, 30. తిమిర్యాన్‌మోవాడ్, 31.కూటూడ, 32.కడియన్ మవుద్, 33.సకన్‌గండి, 34.మలాన్‌గండి, 35.దేవ దుర్గం, 36.సుద్దాఘట్, 37.వాదిగొండి.

**16. చెన్నూర్ మండలం**

1. బుద్దారం, 2.సంకారం, 3.కుంబొజిపేట, 4.ఎల్లక్కపేట, 5.లింగంపల్లి, 6.చింతలపల్లి, 7.లక్కెపల్లి, 8.బాంరావ్‌పేట

**17. జైపూర్ మండలం**

1.చూరుగుపల్లి, 2. మద్దికాలు, 3.జైపూర్, 4.కంకూరు, 5.రెడ్డిపల్లి

**18. కోటపల్లి మండలం**

1.అర్జునగుట్ట, 2.రాజారం, 3.కవురుకొత్తపల్లి, 4.సరువాయిపేట, 5.ఇసోమ్‌వాయి, 6.నక్కపల్లి, 7.బ్రాహ్మనపల్లి, 8.పంగడిసోమారం.

## 19. వేమనపల్లి మండలం

1.ముక్కుడిగూడెం, 2.కల్లంపల్లి, 3.బొదంపల్లి, 4.బొమెన, 5.బయ్యారం, 6.జక్కిపల్లి, 7.సూరారం, 8.నాగారం, 9.చర్లపల్లి, 10.కాటేపల్లి, 11.గూడిపల్లి, 12.రాజారం, 13.కొత్తపల్లి, 14.వడ్డిగూడెం

## కరీంనగర్ జిల్లా

### 1. మహాదేవపూర్ మండలం

1.ఎంకపల్లి, 2.కిష్టరావుపేట, 3.పేద్దంపేట, 4.పలుమేల, 5.దమ్మూర్, 6.బురుగుగుడెం, 7.నీలంపల్లి, 8.వెచ్చంపల్లి, 9.కమనాపల్లి, 10.మొదెడ్, 11.ముక్కునూర్, 12.తిమ్మేటగూడెం, 13.కుట్లం, 14.బీర్సాగర్, 15.నాగేపల్లి.

### 2. మందని మండలం

1.విలోచవరం, 2.పందులపల్లి, 3.కన్నాల, 4.మల్లెపల్లి, 5.కాన్సాహెబ్పేట, 6.బాట్పల్లి, 7.కానాపూర్, 8.అక్లాసపూర్, 9.బిట్పల్లి, 10.మందని/ కుచరాజ్పల్లి, 11.అంగులూరు, 12.పుట్టపాక, 13.గుమ్మునూరు, 14.మేడిపల్లి, 15.లక్కెపూర్, 16.గద్దలపల్లి, 17.అక్కెపల్లి, 18.రాచపల్లి, 19.అడ్రియాల్, 20.పెద్ద ఒదెల, 21.గోపాలపూర్.

### 3. కాటారం మండలం

1.ఆదివారంపేట, 2.గుమ్మల్లపల్లి, 3.బాదెపెలవంచ, 4.ధర్మానగర్, 5.విలసాగర్, 6.దేవరంపల్లి, 7.రేగులగూడెం, 8.దానవాడ, 9.చింతకాని, 10.పోట్లవాయి, 11.చిద్నేపల్లి, 12.ప్రతాప్గిరి, 13.బొప్పారం, 14.గారేపల్లి, 15.నానస్తారిపల్లి, 16.కాటారం, 17.కంటలపహాడ్, 18.కొత్తపల్లి, 19.మేడిపల్లి

### 4. ముత్తారం మండలం

1.ఈతునారం, 2.నిమ్మగూడెం, 3.యామనపల్లి, 4.జీలపల్లి, 5.మాదారం, 6.కొర్లకుంట, 7.ములుగుపల్లి, 8.స్తంబంపల్లి, 9.పోలారము, 10.ముత్తారము, 11.విజ్నేపల్లి, 12.పేగ్దపల్లి, 13.బొర్లగూడెం, 14.నల్లకుంట మీనాజిపేట, 15.రేగులగూడెం

### 5. కమాన్పూర్ మండలం

1.కమాన్పూర్, 2.కన్నల, 3.రాణాపూర్, 4.రొంపికుంట, 5.నాగారం, 6.లింగాల, 7.పేరపల్లి, 8.పెంచికలపేట, 9.గుండారం, 10.రాజాపూర్, 11.మడిపల్లి, 12.కల్వచెర్ల, 13.ములకలపల్లి,

14.జులపల్లి, 15.నాగేపల్లి, 16.ఉప్పర్లకేసారం, 17.రష్నాపూర్, 18.జల్లిపల్లి,

## 6. రామగుండం మండలం

1.రామగుండం, 2.జనగాం, 3.మేడిపల్లి, 4.మల్కాపూర్, 5.అల్లూరు, 6.మారేడుపాక, 7.ఎలకలపల్లి, 8.మల్యాలపల్లి, 9.పోరట్‌పల్లి, 10.కుందనపల్లి, 11.రాయదండి, 12.లింగాపూర్, 13.అంతర్‌గావ్, 14.గోయిల్‌వాడ, 15.బ్రాహ్మణపల్లి, 16.ఈసలతక్కలపల్లి, 17.పాలకుర్తి, 18.మొఘలపహాడ్

# వరంగల్ జిల్లా

## 1. కొత్తగూడెం మండలం

1.కొంపూర్, 2.పోనుగొండ, 3.రామవరం, 4.దుబ్బగూడెం, 5. కామారం, 6.జంగంవారిగూడెం, 7. కుందనపల్లి, 8.ఉత్తాయి, 9. సాదిరెడ్డిపల్లి, 10. తిమ్మాపూర్, 11. ఇంచగూడెం, 12 నీలంపల్లి 13.ఆదులపల్లి, 14.యర్రవరం, 15.రంగప్పగూడెం, 16.కార్నెగండి, 17. మర్రిగూడెం, 18. మహాదేవునిగూడెం, 19. జంగాలపల్లి, 20. దొరవారి వెంపల్లి, 21. బాతవారిగూడెం, 22. ముసిమి, 23. దుర్గారం, 24. గుండ్రెపల్లి, 25.గొవిందపూర్, 26.పేగడపల్లి, 27. పోగులపల్లి, 28. మొకలపల్లి, 29. మైలారం, 30. కొత్తగూడెం, 31. కొత్తపల్లి, 32. రౌతుగూడెం, 33. వెలపల్లి, 34. పుట్టభూపతి, 35.కత్రినాం , 36. చింతగూడెం, 37. నర్సిగూడెం, 38. బావురుకొండ, 39. గంగారం, 40.మడగూడెం, 41. తిరమపూడి, 42. మత్తులగండి, 43. ఈశ్వరగూడెం, 44. పోలారం, 45. ఐక్య చింతలపాడ్, 46. కృష్ణాపూర్, 47. గంజెడు, 48. కరలాయి, 49. కొడిసలమిట్ట 50. పొండెం, 51. తాటివారివెంపల్లి, 52. గోపాలపూర్.

## 2. తాడవాయి మండలం

1. కల్వపల్లి, 2. ఉరుతామ్, 3. కన్నబోయినపల్లి, 4. మేడారంజాతర, 5. వాదిగపూర్, 6. వెంగలపూర్, 7. గోనెపల్లి, 8. కామారం, 9. రంగాపూర్, 10. వీరాపూర్, 11.కెశన్నగూడెం యల్లాపూర్, 12. అంకంపల్లి, 13. వాసెట్టివాయి, 14. నరసాపూర్, 15. పంబాపూర్, 16.సింగారం, 17. భూపతిపురం, 18. ఈమ్మాడిగూడెం, 19. తాడ్వాయి, 20. చౌలెడి, 21.పాకపూరం, 22. బొల్లపల్లి, 23. అల్లిగూడెం, 24. నర్సాపూర్, 25. లవ్వాల, 26.బట్టుపల్లి.

**3. ఘనపురం (ములుగు) మండలం**

1. చెల్‌పూర్, 2. ధర్మారావుపేట, 3. కొండపూర్.

**4. మండపేటమండలం**

1. తొండ్యాల లక్ష్మీపురం, 2. కొమటిపల్లి, 3. చెరుపల్లి, 4. చుంచుపల్లి, 5.పూరెడుపల్లి, 6. రాంచంద్రునిపేట, 7. బ్రాహ్మణపల్లి, 8. బండారుగూడెం, 9. దోమెడ

**5. వెంకటాపూర్ మండలం**

1. అడవి రంగాపూర్, 2. తిమ్మాపూర్, 3. లక్ష్మీదేవిపేట, 4. రాంనాద్‌పల్లి, 5. నల్లకుంట, 6.పెద్దాపూర్.

**6. చిట్యాల మండలం**

1. కాల్వపల్లి, 2. వెంచంగి, 3. ఒడుతల, 4. చైన్‌పాక.

**7. భూపాలపల్లి మండలం**

1. కమలాపూర్, 2. రాంపూర్, 3. గొల్లబుద్దారం, 4. నాగారం, 5. నందిగాం,6.దూదెకులపల్లి

**8. ఎటూర్‌నాగారం మండలం**

1. మారేడుపల్లి, 2. భూపతిపూర్, 3. గంగారం(ఎ.జి.), 4. తుపాకులగూడెం, 5.దేవడుమ్మల 6. లక్ష్మీపూర్, 7. రాజన్నపేట, 8. గంగగూడెం, 9. కర్మాయిగూడెం, 10. గుర్రెవుల, 11.ముప్పనపల్లి, 12. బుట్టాయిగూడెం, 13. చిట్యాల, 14.సర్వాయి, 15.సింగారం, 16.ఈటూరు, 17.కర్తనపల్లి, 18.రాయపూర్, 19.ముల్లకట్ట, 20.సంకరాజుపల్లి, 21.చెల్పక, 22.బోనాజిబొండం, 23.ఇలిసెట్టిపల్లి, 24.అలంవారిఘనాపూర్, 25.రోహిర్, 26.బూతారం, 27.మారాసుపల్లి, 28.ఎటూరునాగారం, 29.ఆకులవారి ఘనాపూర్, 30.ఇక్కెల, 31.దొడ్ల, 32.మల్యాల, 33.కొండాయి, 34.అయిలాపూర్, 35.సాపల్లి, 36.చిన్నబోయినపల్లి, 37.రామన్నగూడెం., 38.కొయగూడెం, 39.గోగుపల్లి, 40.శివపూర్, 41.పెద్దవెంకటాపూర్, 42.పాపల్లపూర్.

## ఖమ్మం జిల్లా

**1. పినపాక మండలం**

1.బయ్యారం, 2.పినపాక (పోస్ట్), 3.దుగినెపల్లి, 4.సర్జత్‌పల్లి, 5.బీమవరం, 6.చెగిన్‌సాల్, 7.సింగిరెడ్డిపల్లి, 8.జనంపేట, 9.ఎల్‌సిరెడ్డిపల్లి, 10.సీతారాంపురం, 11.బొమ్మరాజపల్లి,

12.ఉప్పాక, 13.గడ్డంపల్లి, 14.వెంకటరావుపేట, 15.పొట్లపల్లి, 16.సమట్‌బాట్‌పల్లి, 17.చిర్రమల్ల, 18.కరకగూడెం, 19.మొతెపట్టిమల్లూరు, 20.అంతారం(పి.యు), 21.బాట్‌పల్లి, 22.కాల్వలనగరం, 23.రేగల్ల, 24.సమత్‌మొతే.

**2. మణుగూరు మండలం**

1.మణుగూరు, 2.గుండలసింగారం, 3.అన్నారం, 4.అనంతారం, 5.చిన్నరావిగూడెం, 6.సముతుసింగారం, 7.మల్లారం, 8.రామానుజవరం.

**3. అశ్వాపురం మండలం**

1.అశ్వాపురం, 2.కుమ్మరిగూడెం, 3.అమ్మగారిపల్లి, 4.పాములపల్లి, 5.అమ్మెర్ద, 6.గొండిగూడెం, 7.చింటిర్యాల, 8.నెల్లిపాక, 9.మామిల్లవాయి, 10.తుమ్మలచెరువు.

**4. పాల్వంచ మండలం**

1.పాల్వంచ, 2.బాగారం, 3.నాములగూడెం, 4.లక్ష్మీదేవిపల్లి, 5.రంగాపురం, 6.నాగారం, 7.పాండురంగాపురం, 8.పి.యానాంబైల్, 9.కారెగట్టు, 10.సరకాల్, 11.యానాంబైల్, 12.అల్వానూర్, 13.రెపల్లివాడ, 14.నారాయణరావుపేట, 15.సంగం, 16.తొగ్గుడెం, 17.చంద్రగూడెం, 18.దంతాలబోరు, 19.గంగదేవిగుప్ప

**5. గార్ల మండలం**

1.పుల్లూరు, 2.ముల్కనూరు, 3.మద్దివంచ, 4.చంద్రగిరి, 5.రాంపురం, 6.బుద్దారం, 7.గార్ల, 8.గోపాలపురం, 9.పోచారం, 10.సిరిపురం.

**6. బయ్యారం మండలం**

1.వెంకటాపురం, 2.కొమ్మవరం, 3.కంబాలపల్లి, 4.జగత్‌రావుపేట, 5.రామచంద్రాపురం, 6.మొట్లాతిమ్మపురం, 7.గరిమెల్ల, 8.గౌనార, 9.బైలాంపాడు, 10.బయ్యారం, 11.సింగారం, 12.కొత్తపేట, 13.గందంపల్లి, 14.ఇర్‌సాలపురం, 15.లింగగిరి, 16.కాచనపల్లి, 17.ధర్మాపురం.

**7. కామెపల్లి మండలం**

1.కామెపల్లి, 2.ఊటుకూరు, 3.ముచ్చెర్ల, 4.జాస్తిపల్లి, 5.మద్దులపల్లి, 6.కొమ్మినెపల్లి, 7.కొండయగూడెం, 8.లింగాల, 9.గొవిందరాల, 10.నెమాలిపురి, 11.పెన్నెకాల్, 12.గరిడిపల్లి, 13.పింజరిమడుగు.

**8. ఎల్లందు మండలం**

1.ఎల్లందు, 2. రాంపేడ్, 3. మామిడిగుండాల, 4. సూదిమల్ల, 5. కొమరారం, 6.రాగబోయినగూడెం, 7. చల్లసముద్రం.

**13. ఇంకూరు మండలం**

1. ఇంకూరు, 2. నాచారం, 3. మేడిపల్లి, 4. జన్నారం, 5. అరేక్యాలపాడు, 6. టి.యల్.పేట, 7. కేసుపల్లి, 8. వి.ఆర్.పురం, 9. నూకులంపాడు, 10. తిమ్మారావుపేట, 11.రాయమాధారం.

**14. చంద్రుగొండ మండలం**

1. చెంద్రగొండ, 2. తిప్పనపల్లి, 3. గుర్రంగూడెం, 4. సీతయ్యగూడెం, 5.దామెరచర్ల, 6. మద్దుకూరు, 7. గుంపెన, 8. ఊటుపల్లి, 9. పెద్దిరెడ్డిగూడెం, 10. అబ్బుగూడెం, 11.నర్సాపురం, 12. పోకలగూడెం, 13. రావికంపాడు, 14. గానుగపాడు, 15. తుంగారం, 16. అన్నపురెడ్డిపల్లి, 17. అన్నదేవం, 18. తెలిజెర్ల, 19. నామవరం, 20. పెంట్లం.

**15. పెనుబల్లి మండలం**

1. చౌడారం, 2. ఇరుగట్ల, 3. రామచంద్రాపురం, 4. పెనుబల్లి, 5. గౌరారం, 6.బవ్వన్నపాలెం 7. లింగగూడెం, 8. తాళ్ళపెంట, 9. టేకులపల్లి, 10. కొండంపాడు,

**16. సత్తుపల్లి మండలం**

1. రుద్రాక్షపల్లి, 2. జగన్నాథపురం, 3. చెరుకుపల్లి, 4. ఏట్లకుంట, 5. రేగళ్ళపాడు.

**17. సింగరేణి మండలం**

1. సింగరేణి, 2. పేరుపల్లి, 3. మాధారం, 4. విశ్వనాధపల్లి, 5. కోమట్లగూడెం, 6.మాణిక్యారం, 7. గటేకరపల్లి, 8. ఉసిరికాలపల్లి, 9. కమలాపురం, 10.రేలక్యాలపల్లి, 11. బాజుమల్లయ్యగూడెం.

**18. టేకులపల్లి మండలం**

1. బోడు, 2. కొప్పురాయి, 3. గంగారం, 4. బెత్తంపూడి, 5. గోళ్ళపల్లి, 6. పేగళ్ళపాడు

**19. కొత్తగూడెం మండలం**

1. కొత్తగూడెం, 2. పెనుగడప, 3. చాటకొండ, 4. లక్ష్మీదేవిపల్లి, 5. కోరుకొండ, 6.చుంచుపల్లి, 7. సరవరం, 8. సుజాతనగర్, 9. సింగభూపాలెం, 10. రేగళ్ళ, 11.గట్టుమళ్ళ,

12. కురునారం, 13. పుంకుడుచెలక, 14. బంగారుచలమ, 15. సీతంపేట, 16.రాఘవపురం, 17. పల్లగూడెం.

**20. జూలూరుపాడు మండలం**

1. కారివారిగూడెం, 2. మాచెనేమిపేట, 3. పి. నర్సపురం, 4. కాకర్ల, 5.జూలూరుపాడు, 6. పాపకోలు, 7. గుండేపూడి, 8. నల్లబందోడు.

**21. కొనిజర్ల మండలం**

1. తుమ్మలపల్లి, 2. మొల్లుపల్లి, 3. తనికెల్ల, 4. సివారువెంకటాపురం, 5. గుబ్బగుర్తి, 6. సింగరాయుపాలెం, 7. గుంద్రాతిమడుగు, 8. అమ్మపాలెం, 9.కాచారం, 10.కొండవనమాల, 11. గోపతి, 12. యతంకుంట్ల, 13. లింగగూడెం, 14. మునగాల, 15. గోపారం, 16. పల్లిపాడు, 17. దెడ్డెపూడి,

**22. వాజేడు మండలం**

1. కృష్ణాపురం, 2. పెదగంగారం, 3. కాకేకల్, 4. కేడేకల్, 5. టేకులగూడెం, 6. టేకులగూడెం చెలక, 7. పేరూరు, 8. పేరూరు (జెడ్), 9. చెంద్రుపట్ల, 10. ధర్మవరం, 11. య్యావారిపేట, 12. అయ్యావారిపేట (జెడ్), 13. కొరకాల్, 14. చింతూరు, 15. ఆర్లగూడెం, 16. లింగపేట, 17. లక్ష్మిపురం, 18. భూమనపల్లి, 19. చెరుకూరు, 20. చెరుకూరు (జెడ్), 21.కోయివీరాపురం, 22. చీకుపల్లి, 23. పెదగొల్లగూడెం, 24. గుమ్మడిదొడ్డి, 25.విప్పగూడెం, 26. కొంగాల, 27. పానుగోడు, 28. నాగవరం, 29. దూలాపురం, 30. జంగాలపురం, 31. కచ్చారం, 32. వాజీడు, 33. మొర్మూరు, 34. మొర్మూరు (జెడ్), 35. అరునాచలపురం, 36. కప్పసూరు, 37. పేగళ్ళపల్లి, 38. గన్నారం, 39.పూసూరు, 40. బన్నాలపల్లి, 41.అచ్చర్లపల్లి, 42. అచ్చర్లపల్లి (జెడ్), 43.ముత్తరంచెలక.

**23. వెంకటాపురం మండలం**

1. వెంకటాపురం, 2. వెంకటాపురం, 3. వాడగూడెం, 4. మరికాల, 5. ఉప్పేడు, 6.నూగూరు, 7. మల్లాపురం, 8. రాచపల్లి, 9. కోయబెస్తగూడెం, 10. ఉప్పేడువీరాపురం, 11. పాలెం, 12. వాడెగూడెం, 13. మానూరు, 14. వీరభద్రాపురం, 15. అంకన్నగూడెం, 16. చెలమల, 17. తడపాల, 18. మునుమూరు, 19. మురంవారిగూడెం, 20.పూనూరివారిగూడెం, 21. అలుబాక, 22. అలుబాక, 23. తిప్పాపురం, 24. తనిపర్తి,

25. బోడాపురం, 26. రామన్నగూడెం, 27. కలిపాక, 28. సూరవీడు. 29. సూరవీడు, 30. కొత్తకొండాపురం, 31. కొత్తకొండాపురం, 32. యదిరా, 33. వంటిచింతగూడెం, 34. సూదిబాక, 35. మరికాల, 36. బర్లగూడెం, 37. పాముసూరు, 38. జెల్ల, 39.చిరుతపల్లి, 40. చిరుతపల్లి, 41. చినగంగారం, 42. రామవరం, 43. రామవరం, 44.మహితాపురం, 45. దోలి

**24. చర్ల మండలం**

1. సుబ్బంపేట, 2. కొయ్యూరు, 3. సుబ్బంపేట, 4. రామానుజపురం, 5.చీమలపాడు, 6. గన్నవరం, 7. సింగసముద్రం, 8. రేగుంట, 9. ఉప్పరిగూడెం, 10. కొత్తూరు, 11.సి.కొత్తగూడెం, 12. గొమ్ముపులిబోయినపల్లి, 13. చింతగుంట, 14.యం.పులిబోయినపల్లి, 15. మొగుల్లపల్లి, 16. లింగాపురం, 17. గోంపల్లి, 18. కొత్తపల్లి, 19. రేసుపేట, 20. కేశవాపురం, 21. దండుపేట, 22. చర్ల, 23. దోసుల్లపల్లి, 24.భూమనలంక, 25. పూసగుప్పప్యాచ్, 25. పూసగుప్పప్యాచ్, 26. వడ్డివేట, 27.ఉంజుపల్లి, 28. చర్ల, 29. ఉయ్యాలమడుగు. 30. తిప్పాపురం, 31. చలమల, 32. పెద్దమిడిసివేరు , 33.పెద్దమిడిసివేరు (చెలక), 34. పెద్దమిడిసివేరు (చెలక), 35. బాతినపల్లి, 36. కుర్నాపల్లి, 37. బోదనపల్లి, 38. బోదనపల్లి, 39. చినమిడిసివేరు, 40. చినమిడిసివేరు, 41. తేగడ, 42. జంగాలపల్లి, 43. తేగడ, 44. గుమ్ముగూడెం, 45. లింగాల, 46. కలివేరు, 47. పెద్దిపల్లి, 48. గట్టిగూడెం, 49. ముముడివరం, 50.ఆర్.కొత్తగూడెం, 51. చింతగుప్ప, 52. కుదునూరు, 53. దేవరపల్లి, 54.మామిడిగూడెం, 55. మామిడిగూడెం, 56. పులిగుండాల, 5 7. గోగుబాక, 58.రాళ్ళగూడెం.

**25. దుమ్ముగూడెం మండలం**

1. పర్ణశాల, 2. లక్ష్మీనరసింహారావుపేట్, 3. సీతానగరం, 4. పెదబండిరూవు, 5.మొలకలపల్లి, 6. పైడాకులమడుగు, 7. గౌరారం, 8. లింగాపురం, 9. పైడిగూడెం, 10. సుగాయనపురం, 11. కె. జిన్నెలగూడెం, 12. జిన్నెలగూడెం, 13. చింతకుప్ప, 14.చిననల్లబల్లి, 15. కేశవపట్నం, 16. రామచంద్రాపురం, 17. కె. వీరభద్రాపురం, 18.జెడ్. వీరభద్రాపురం, 19. మంగుబాయి, 20. కాశీనగరం, 21. కొత్తగూడెం, 22. సూరవరం,

23. చినబండిరేవు, 24. పెదనల్లబల్లి, 25. టైలర్‌పేట్, 26. లక్ష్మీపురం, 27. సంగం, 28. దుమ్మగూడెం, 29. బొర్రబేముల, 30. లక్ష్మినగరం, 31. కె. దుమ్ముగూడెం, 32.ప్రగల్లపల్లి, 33. బైరాగులగూడెం, 34. కోటాయగూడెం, 35. అంజుబాక, 36.నారాయణగూడెం, 37. ఎ. రామవరం, 38. భీమవడరం, 39. లచ్చిగూడెం, 40.కోయనర్సపురం, 41. జిన్నెగట్టు, 42. రామారావుపేట్, 43. కె. రేగుబల్లి, 44.సుబ్బారావుపేటన, 45. సీతారామక్కపురం, 46. నడికూడి, 47. జెడ్. రేకుపల్లి, 48.గరిగోలు, 49. గరిగోలు, 50 ఆర్లగూడెం, 51. గబ్బనూతుల, 52. మహదేవపురం, 53. అచ్చుతాపురం, 54. ధర్మాపురం, 55. కొత్తూరు, 56. రాగుపేట, 57.పెదకమలాపురం, 58. ఎర్రబోడు, 59. సింగవరం, 60. లక్ష్మిపురం, 61. గంగవరం, 62. పౌలారుపేట, 63. నారాయణపేట, 64. గుర్రాలబైలు, 65. వైట్‌నగరం, 66. నర్సాపురం, 67. దంతెనం, 68. వెంకట్రామాపురం, 69. జెడ్.మారేడుబాక, 70 కొత్తగూడెం, 71. బండారుగూడెం, 72. తూరుబాక, 73. రామచంద్రునిపేట, 74. బుజ్జిగుప్ప, 75. కొత్తపల్లి 76. చేరుపల్లి, 77. కొమ్మనిపల్లి

**26. భద్రాచలం మండలం**

1. సీతంపేట, 2. కన్నయ్యగూడెం, 3. గట్టుగూడెం, 4. పర్సంపేట, 5. చ్చికలపాడు, 6.పాతపాక, 7. లక్ష్మిదేవీపేట, 8. శ్రీనివాసపురం, 9. తునికిచెరువు, 10.చెంద్రయ్యపాలెం, 11. చింతలగూడెం, 12. భద్రాచలం, 13. రామలకనపేట, 14. గుండాల, 15. పినపల్లి, 16. సీతరామక్కపురం, 17. పురుషోతపట్నం, 18. నారాయణపురం, 19. పెనుబల్లి, 20.లింగాలపల్లి, 21. లక్ష్మిపురం, 22. పట్టిచీర, 23. బూరగవాయు, 24.మాధవరావుపేట్, 25. కన్నాపురం, 26. రంగాపురం, 27. నెల్లిపాక, 28. చిన్న నలమంట, 29.రామగోపాల్‌పురం,30. నర్సింగ్‌పేట, 31. గోగుబాక, 32. బుట్టాయిగూడెం, 33.కొత్తగూడెం, 34. గొమ్ముకోయగూడెం, 35. గొడ్డుగూడెం, 36. దమ్మనేత, 37.కుసుమనపల్లి, 38. అయ్యవారిపేట, 39. గొల్లగూడెం, 40. త్రిపురవెంకట, 41.తోటపల్లి, 42. కాపవరం,43. గన్నవరం, 44. కాపుగంపల్లి, 45. రాచగొంపల్లి, 46.కృష్ణవరం, 47. రాజుపేట, 48. గౌరిదేవీపేట, 49. ఇమ్మిడివరం, 50. నల్లకుంట, 51. రాఘపురం, 52. నందిగామ, 53. ఇస్సాపురం, 54. మురుమూరు, 55. ఎర్రబోలు,

56. అచ్చుతాపురం, 57. చెలంపాలెం, 58. బండిరేవు, 59. చినబండిరేవు, 60. గొల్లగుప్ప, 61. పాండురంగాపురం, 62. ఎర్రగుంట

వెంటనే

- ♦ గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారిని కలవండి.
- ♦ సుప్రీంకోర్టు తీర్పు - జాతీయ పునరావాస విధానం - 2004, ఒరిస్సా పథకం వివరాలు గూర్చి వారికి చెప్పండి.
- ♦ దీనిమీద శక్తివేసిన కేసులో సమాధానం దాఖలు చేయవలసిందిగా పై అధికారులకు చెప్పమనండి.
- ♦ గిరిజన సంక్షేమశాఖ 89లో తయారు చేసిన రిపోర్ట్ తెప్పించి చూడమనండి.
- ♦ సుప్రీంకోర్టు - పునరావాస పథకం ప్రకారం ఒకో గ్రామంలోనికి ఒకో కుటుంబానికి - ఎంత పరిహారం రావాలో లెక్కగట్టడానికి శిక్షణ ఏర్పాట్లు చేయించుకోండి.
- ♦ రావలసిన పరిహారం అంచనాలకు గ్రామసభ ఆమోదం పొందండి.
- ♦ గ్రామసభ ఆమోదించిన అంచనాలకు ప్రభుత్వం సమాధానం చెప్పక తప్పదు.



శక్తి, 305, మెదటి బ్లాకు, జనప్రియ అబోడ్స్, గాంధీనగర్, హైదరాబాద్
ఫోన్: 040 - 55614787 ఇమెయిల్: saktisrk@yahoo.com